రాజీవ్ విద్యా మిషన్ కార్యాలయం
ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్

సంఖ్య ఎ.పి. ఆర్.వి.యం. (యస్.యస్.ఎ.)/5234/సి4/2013,
తేది: 22.07.2013

# సర్క్యులర్

విషయం: రాజీవ్ విద్యా మిషన్ (ఎస్.ఎస్.ఏ), హైదరాబాదు - విద్యార్థుల యూనిఫారమ్స్‌పై అవగహన కొరకు - సూచనలు - జారీచేయుట గురించి.

ఠఠఠ

యూనిఫారమ్స్ పంపిణీ ఏ విద్యా సంవత్సరమునకు సంబంధించినది అనే అంశముపై జిల్లాల నుండి వివరణలు కోరుచున్నారు.

కావున సంబంధించిన అధికారులకు ఇందుమూలంగా తెలియచేయడమేమనగా.

1) 2010-11 విద్యాసంవత్సరములో యూనిఫారమ్స్ 2010 జూన్ - ఆగష్టు నెలలో పంపిణీ చేయవలసి ఉండగా, కొన్ని కారణముల వలన అలస్యముగా 2011 డిసెంబర్ మాసంలో పంపిణీ చేయడం జరిగింది.

2) 2011-12 విద్యా సంవత్సరంలో యూనిఫారమ్స్ 2011 జూన్ - ఆగష్టు మాసంలలో ఇవ్వవలసి ఉండగా, 2012 డిసెంబర్‌వరకు ఇవ్వడం జరిగింది.

3) 2012-13 విద్యా సంవత్సరం నందు యూనిఫారమ్స్ 2012 జూన్-ఆగష్టు నెలలలో ఇవ్వవలసి ఉండగా, 2013 జనవరి నుండి ఇప్పటికి పంపిణి జరుగుచున్నది.

కావున అందరు ప్రాజెక్టు అధికారులు, విద్యాధికారులు, ఉపాధ్యాయులు పై అంశంలను గమనించి గత సంవత్సరం 2012-13 యూనిఫారమ్స్‌లకు చెల్లించవలసిన సొమ్మును ఆయా సంబంధించిన ఎజెన్సీలకు ఈ కార్యాలయము సర్క్యులర్ తేది:11.07.2013 ప్రకారం 90శాతం చెల్లించవలయును.

4) 2013-14 విద్యా సంవత్సరంనకు సంబంధించి యూనిఫారమ్స్, 2013 జూన్ - ఆగష్టులో పంపిణీ చేయవలసి ఉన్నది.

**2013-14 కు సంబంధించిన యూనిఫారమ్స్ వెంటనే ఆగష్టు నెల నుండే ఆయా పాఠశాల యాజమాన్య కమీటీలు కొనుగొలు చేసి అక్టోబర్ 2013లోగా విద్యార్థులకు యూనిఫారమ్స్ పంపిణీ చేయవలసినదిగా సూచించడమైనది.**

దీనిపై ఎలాంటి సందేహాలు వచ్చినచో ఈ క్రింది ఈ-మేయిల్ కు పంపవలసిందిగా కోరడమైనది. (ssamis2013@gmail.com)

22/7/13
రాష్ట్ర పథక సంచాలకుల తరఫున

కు:
రాష్ట్రంలోని అన్ని జిల్లా ప్రాజెక్టు అధికారులకు తగిన చర్యకై
కాపి నకలు అన్ని మండల విద్యాశాఖధికారులకు తగిన చర్యకై పంపడమైనది
కాపి నకలు అన్ని పాఠశాల యాజమాన్య కమీటీలకు తగిన చర్యకై పంపడమైనది.